

ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడళ్లు

చేనేత సింగారం... నడక వయ్యారం!

● **ఆకట్టుకున్న జగదీశ్వర్ హస్తకళా హ్యాండ్లూమ్ ఫ్యాషన్**

బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అందాల సుందరీమణులు చీరకట్టులో వయ్యారాల నడకలతో ముద్దు గుమ్మలు చేనేత సింగారాలతో సిగ్గు లొలికారు. జగదీశ్వర్ హస్తకళా ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి బంజారాహిల్స్‌లోని కళింగ కల్చరల్ హాల్‌లో హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం బేగంపేట కంట్రీక్లబ్‌లో హ్యాండ్లూమ్ కలెక్షన్ థీమ్ ఫ్యాషన్ షోను నిర్వహించారు. కంచి, బెనారస్, సిల్క్, పోచంపల్లి వంటి కలెక్షన్స్‌ను ప్రదర్శించారు. నిర్వాహకులు గుప్తా, మోడళ్లతో కలిసి హ్యాండ్ టూ హ్యాండ్ ప్రదర్శన పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. గుప్తా మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నేటితరం కూడా హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తుందన్నారు. ఈ నెల 20 నుంచి 24 వరకు బంజారాహిల్స్‌లోని కళింగ హాల్‌లో జరుగుతున్న ప్రదర్శలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతిపని బృందాలు తమ సిల్క్ హ్యాండ్లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 వేల రకాల ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని తెలిపారు.

పవర్ బోరు వేశారు... కనెక్షన్ మరిచారు

● **నీటి కోసం అవస్థలు పడుతున్న బల్కంపేట వాసులు**

అమీర్‌పేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట వాసుల నీటి అవసరాలకు బీజేజేఆర్ నగర్, బల్కంపేట కమ్యూనిటీ హాల్ ఎదుట పవర్ బోర్లు వేయించిన అధికారులు వాటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఏడు నెలలుగా నిరుపయోగంగా ఉంటున్నాయి. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్థానికుల విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేయించి పవర్ బోర్లను వేయించారు. అప్పటి నుంచి నేటి వరకు అవి పనిచేయకపోవడం, ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికార్లకు తెలిపినా పట్టించుకోకపోవడంతో ఆదివారం బల్కంపేటలో వేసిన పవర్ బోర్ ఎదుట నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఇకనైన సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని కోరుతున్నారు.



పవర్ బోర్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు



ఎమ్మెల్సీగా నియమితులైన ప్రొ.కోదండరాంను సన్మానిస్తున్న కాంగ్రెస్ యువనేత అభిషేక్ అడపా తదితరులు

ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాంకు సన్మానం

బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొ. కోదండరాంను సనత్‌నగర్ యువజన కాంగ్రెస్ నేత అభిషేక్ అడపా ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు ఆదివారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం మాట్లాడుతూ ప్రతి పేద వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీవీఎస్ ప్రభాకర్‌ను కలిసి పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మర్రి శశిధర్‌రెడ్డి
బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి)



డివైడర్‌ను ఢీకొన్న కారు

● **బాలుడికి స్వల్ప గాయాలు**

ఖైరతాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): బీఎండబ్ల్యూ కారులో సరదాగా షికారుకు వెళ్లగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో కారు ధ్వంసమైంది. కారులోని బెలూన్లు తెరచుకోవడంతో లోపల ఉన్న వారు క్షేమంగా బయటపడ్డారు. ఓ బాలుడికి గాయాలయ్యాయి. ఖైరతాబాద్ ఎస్సై సందీప్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. హిమాయత్‌నగర్‌కు చెందిన హితేష్ కుటుంబ సభ్యులు కొత్త బీఎండబ్ల్యూ కారు కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ నంబరు కూడా రాలేదు. ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో హితేష్ తన స్నేహితురాలు కనిష్కతో పాటు ఆమె సోదరుడు చిరావ్‌శర్మ(14)తో కలిసి కారులో హిమాయత్‌నగర్ నుంచి జూబ్లీహిల్స్‌లోని ఓ హోటల్‌కు బయలుదేరారు. తాజ్ బంజారా హోటల్ వద్ద ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద సన్‌రూఫ్‌లో నిలబడి ఎంజాయ్ చేస్తున్న చిరావ్ శర్మ తాను నిలబడ్డ చోట ఉన్న ఒక బటన్‌ను కాలితో తెలియకుండా నొక్కడంతో డ్రైవింగ్ చేస్తున్న హితేష్ సీటు బెల్టు విడిపోయింది. దీంతో సైరన్ మోగుతుండగా సీటు బెల్టును పెట్టుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు మధ్యనున్న డివైడర్‌ను ఢీకొంది. దీంతో కారు ముందు భాగం దెబ్బతిన్నది. కారులోని బెలూన్లు తెరచుకోవడంతో తీవ్ర గాయాల నుంచి తప్పించుకున్నా సన్‌రూఫ్ పైన నిలబడ్డ చిరావ్‌కు గాయాలయ్యా యి. డివైడర్ మధ్యనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనేదని ఎస్‌ఐ తెలిపారు. కారును అదుపులోకి తీసుకొని డ్రైవింగ్‌పై ఆరా తీస్తున్నామని పోలీసులు తెలిపారు.



దెబ్బతిన్న కొత్త కారు

బ్రెయిన్‌డెడ్‌కు గురైన మహిళ

● **అవయవాలు సేకరించిన జీవన్‌దాన్ సభ్యులు**



సనత్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సభ్యుల అనుమతితో బ్రెయిన్‌డెడ్‌కు గురైన మహిళ అవయవాలను జీవన్‌దాన్ సభ్యులు సేకరించారు. ఎల్బీనగర్ చింతల కుంటకు చెందిన కాంతాబెన్ పటేల్ (55) ఈ నెల 16న ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా కళ్లు తిరిగి పడిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు కాంతాబెన్‌ను ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు చికిత్స అందించినా స్పందించకపోవడంతో బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. కాంతాబెన్ కుటుంబ సభ్యులకు అవయవదానం ఆవశ్యకతను గురించి వివరించిన జీవన్‌దాన్ సభ్యులు కాంతాబెన్ నుంచి రెండు కిడ్నీలు, లివర్ సేకరించారు.

యువకుడి మెడలోంచి గొలుసు చోరీ

అమీర్‌పేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థి మెడలో ఉన్న బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు బైక్ పైవచ్చి లాక్కొని పారిపోయిన సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన చిల్లపల్లి గణేష్(24) సీఎంఏ కోర్సు చదువుతూ ఎస్ఆర్‌నగర్‌లోని అమ్మ హాస్టల్‌లో ఉంటున్నాడు. శనివారం రాత్రి 8 గంటలకు చదువుకునేందుకు ఉడిపి హోటల్ సమీపంలోని స్టడీ రూంకు బయలుదేరాడు. నడుచుకుంటూ వెళ్తుండగా స్కూటీపై వచ్చిన ఇద్దరు అగంతకులు గణేష్ మెడలోని బంగారు గొలుసును తెంచుకునిపోయారు. బాధితుడు కొంతదూరం పరిగెత్తుతూ వెంబడించినప్పటికీ ఆగంతకులు స్కూటీపై వేగంగా పారిపోయారు. అనంతరం బాధితుడు ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి


బోరబండ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): బహుజన ప్రజారాజ్య స్థాపకుడు, రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. ఆదివారం సైట్-2లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి డివిజన్ గౌడ సంఘం అధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ బాబా పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ గౌడ సంఘం నాయకులు కాసుల మహేష్‌గౌడ్, లక్ష్మణ్ గౌడ్, గణేష్‌గౌడ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

పాపన్న సేవలు చిరస్మరణీయం

అమీర్‌పేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సమసమాజ స్థాపన కోసం పోరాడిన సర్వాయి పాపన్న సేవలు చిరస్మరణీయమని బల్కంపేట గౌడ సంఘం నాయకులు అన్నారు. పాపన్న జయంతిని బల్కంపేటలోని సాయిబాబా ఆలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మురళీగౌడ్ మంకయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్, ఐల మధు, కొత్తపెల్లి రాజుగౌడ్, శంకర్ గౌడ్, కూతురు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



పాపన్న గౌడ్ జయంతిలో కార్పొరేటర్ బాబా, గౌడ సంఘం నాయకులు



రహ్మత్‌నగర్‌లో పాపన్న గౌడ్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

మొదటి బహుజన వీరుడు పాపన్న

ఎర్రగడ్డ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): బహుజనుల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎర్రగడ్డ గౌడ సంఘం నాయకులు కొనియాడారు. ఆదివారం సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకొని ఎర్రగడ్డ హేమావతి నగర్‌లో ఎర్రగడ్డ గౌడ సంఘం నాయకులు దూడల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం నాయకులు కృష్ణ కుమార్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోల్కొండను పాలించిన యోధుడు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నిరంకుశ పాలనను ఎదిరించి పోరాడి గోల్కొండ కోటను కైవసం చేసుకుని పరిపాలించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ గౌడ్ అన్నారు. బీకేగూడలోని యాష్ జిమ్‌లో సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ గౌడ్, ఉపాధ్యక్షుడు బొడ్డు ప్రసాద్ పాల్గొన్నారు.



బల్కంపేటలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు



సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎర్రగడ్డ గౌడ సంఘం నాయకులు



బీకే గూడలోని యాష్‌జిమ్‌లో సర్వాయి పాపన్నకు నివాళులర్పిసున్న తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు

నింబోలిఅడ్డ సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్‌ను తెరిపించాలి

● **హాస్టల్ ఓల్డ్ స్టూడెంట్స్ కమిటీ డిమాండ్**

పంజాగుట్ట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఎంతోమంది విద్యార్థులకు ఆశ్రయం ఇస్తున్న కాచిగూడ నింబోలిఅడ్డలోని సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్‌ను వెంటనే తిరిగి ప్రారంభించాలని కాచిగూడ సోషల్ వెల్ఫేర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ఓల్డ్ స్టూడెంట్స్ కమిటీ డిమాండ్ చేసింది. లేకపోతే అసెంబ్లీ, సచివాలయం, కలెక్టరేట్‌లను ముట్టడిస్తామని కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ బోయిని, ప్రధాన కార్యదర్శి ఆర్. సునీల్, పూర్వ విద్యార్థులు, కమిటీ సలహాదారులు రామ్మూర్తి, సంఘమేశ్వర్, రుద్రవరం లింగస్వామి హెచ్చరించారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీ నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్ శిథిలావస్థకు చేరుకున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచి ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వచ్చే బడుగుబలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కరోనా సాకుతో గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల క్రితం అకారణంగా హాస్టల్‌ను మూసి వేసిందని అన్నారు. కరోనా అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు, సంక్షేమ హాస్టల్స్‌ను తిరిగి ప్రారంభించిన ప్రభుత్వం కాచిగూడ బాయ్స్, బోలక్‌పూర్‌లోని బాలికల హాస్టల్స్‌ను మాత్రం ఇప్పటి వరకు తిరిగి ప్రారంభించక పోవడం సిగ్గు చేటని అన్నారు. హాస్టల్ తిరిగి ప్రారంభించాలని సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చామన్నారు.

హాస్టల్‌ను తిరిగి ప్రారంభించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తమ ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో కమిటీ నాయకులు గోవింద్, పి.రమేష్, భరత్, ప్రవీణ్ కుమార్, ముత్తయ్య ముదిరాజ్, పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న కాచిగూడ సోషల్ వెల్ఫేర్ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ఓల్డ్ స్టూడెంట్స్ కమిటీ ప్రతినిధులు

గంగపుత్రులతో కిటకిటలాడిన ఖైరతాబాద్





శోభాయాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ విజయారెడ్డి తదితరులు, బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న గంగపుత్ర మహిళలు

● **ఎక్కడ చూసినా శోభాయాత్రలే**

ఖైరతాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గంగపుత్రులు ఖైరతాబాద్‌కు తరలిరావడంతో ఇక్కడ సందడిగా కనిపించింది. భారీ శోభాయాత్రతో వేలాది మంది ఖైరతాబాద్ ఏడుగుళ్ల దేవాలయం నుంచి హుస్సేన్‌సాగర్ తీరం వరకు పాల్గొనడంతో దారి పొడవునా స్థానికులు స్వాగత వేదికలు, సేవా కార్యక్రమాలు చేపట్టారు. పోతరాజుల వీరంగాలు, బోనం రాకేష్, జోగిని ఆవికలు నెత్తిన బోనాలతో విన్యాసాలు చేస్తూ ఖైరతాబాద్ వాసులను మైమరపింపజేశారు.

ఖైరతాబాద్ గణపతి వద్ద పోతరాజులు చేసిన వీరంగాలు అలజడి సృష్టించాయి. నగరంలోని నలు మూలల్లో ఉన్న గంగపుత్ర సంఘాలతో పాటు జిల్లాల గంగపుత్ర సంఘాల వారు తమతమ గుర్తింపులు తెలిపుతూ వలల పందిళ్లలో గంగమ్మను ఉంచి శోభాయాత్రలో పాల్గొన్నారు. ఖైరతాబాద్‌లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు గంగపుత్రులకు సంఘీభావం ప్రకటిస్తూ గంగతెప్పోత్సవ కమిటీ అధ్యక్షుడు మహేందర్‌బాబును అభినందించారు.

వృద్ధుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్

● **త్వరలో అందుబాటులోకి తేవడానికి కసరత్తు చేస్తున్న రాచకొండ సీపీ**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): వృద్ధుల సంక్షేమ కోసం, వారి సమస్యల పరిష్కారానికి రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడానికి సీపీ సుధీర్ బాబు కరసత్తు చేస్తున్నారు. ఈ హెల్ప్‌డెస్క్ అతిత్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది.

● **హెల్ప్ డెస్క్ ఉద్దేశం..**

ఇటీవల ఎంతో మంది వృద్ధులు నేరస్థుల బారినపడుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మి, ఇన్వెస్టిమెంట్, ఇన్సూరెన్స్ కేవైసీ అప్‌డేట్ వంటి తదితర సైబర్ నేరాల బారినపడి రూ.లక్షల్లో పోగొట్టుకుంటున్నారు. అలాంటి సైబర్ నేరాల పట్ల వృద్ధులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్‌లు వస్తే ఎలా అప్రమత్తం కావాలి..? వెంటనే హెల్ప్‌డెస్క్‌ను ఎలా సంప్రదించాలి..? అనే అంశాలపై అవగాహన కల్పిస్తారు. అందుకోసం సీపీ ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే వెళ్లి తమ బాధను చెప్పుకొని పరిష్కరించుకోవడానికి సరైన వేదికలేక అనేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు పోలీసులు అండగా నిలిచి అక్కున చేర్చుకోవాలని సీపీ సంకల్పించారు. నగరంలోని చాలా ఇళ్లలో పిల్లలు ఉన్నతఉద్యోగాలతో విదేశాల్లో స్థిరపడ్డారు.

దీంతో ఇళ్లలో వృద్ధులు మాత్రమే ఒంటరిగా కాలం వెళ్లదీస్తున్నారు. వారిని పలకరించి, మేమున్నామనే భరోసా కల్పించే విధంగా హెల్ప్ డెస్క్‌ను తీర్చి దిద్దనున్నట్లు తెలిసింది. రాచకొండ కమిషనరేట్ పరిధిలో హెల్ప్‌డెస్క్‌లను ఎక్కడెక్కడ అందుబాటులోకి తేవాలి? వృద్ధులు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఏ నంబర్‌లో? పోలీసులను ఎలా సంప్రదించాలి..? అనే అంశాలపై సీపీ ప్రత్యేక కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.



రాచకొండ సీపీ సుధీర్‌బాబు

పబ్‌లో యువతులపై దాడి

రాయదుర్గం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్ఎన్ పబ్‌లో ఇద్దరు అమ్మాయిలతో పాటు ఓ వ్యక్తిపై గుర్తుతెలియని వ్యక్తులు అసభ్యకరంగా మాట్లాడి దాడి చేశారు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. కొండాపూర్‌కు చెందిన ప్రశాంత్‌కుమార్ తివారీ శనివారం రాత్రి 11.30 గంటలకు ఇద్దరు స్నేహితురాళ్లతో కలిసి ఎస్ఎల్ఎన్ పబ్‌కు వెళ్లాడు. తిరిగి 12.30 గంటలకు ఇంటికి వెళ్లేందుకు కారు వద్దకు వచ్చారు. అదే సమయంలో పక్కన ఉన్న నలుగురు యువకులు అమ్మాయిల పట్ల అసభ్యంగా కామెంట్లు చేశారు. ఎందుకు కామెంట్ చేస్తున్నారని తివారీ నలుగురు యువకులను అడగగా.. దుర్భాషలాడుతూ అతడిపై దాడి చేశారు. వారిని అడ్డుకునే ప్రయత్నం చేసిన అమ్మాయిలపైనా దాడి చేసి పారిపోయారు. తివారీ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ రైల్వే స్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ రైల్వేస్టేషన్‌లో మూడవ నంబర్ ప్లాట్‌ఫారంపై ఓ వ్యక్తి చనిపోయి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కట్టమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠలో బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి తదితరులు

వైభవంగా కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

ఖైరతాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ఇందిరానగర్‌లోని డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలో ఉన్న కట్టమైసమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా సాగింది. ఇళ్ల నిర్మాణ సమయంలో పాత ఆలయాన్ని పునర్‌నిర్మించారు. ఆదివారం శాస్త్రోక్తంగా జరిగిన విగ్రహ ప్రతిష్ఠలో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహిచారు. ఇందులో బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి, మహేష్ యాదవ్, ఆలయ నిర్వాహకులు శంకర్, శ్రీనివాస్, ప్రతినిధులు గజ్జెల ఆనంద్, రవికాంత్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



విద్యుత్ సంస్థల్లో వేలమందికి ఒకేసారి పదోన్నతులు కల్పించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీని తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ 1535 నాయకులు ఆదివారం అభినందించారు. కార్యమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ప్రమోద్, కె.శ్రీనివాస్, యూనియన్ నాయకులు లింగం, సురేష్, సాయి, సోనీ, రాజులు పాల్గొన్నారు. -పంజాగుట్ట, ఆంధ్రజ్యోతి



గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికయిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రొ.కోదండరామ్‌ను జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్‌రెడ్డి ఆదివారం తార్నాకలోని ప్రొ.కోదండరామ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి

నేడు గణేష్ దేవాలయంలో మహా కుంబాభిషేకం



గణేష్ దేవాలయం

రెజిమెంటల్‌బజార్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గణేష్ దేవాలయంలో పన్నెండు సంవత్సరాలకు ఒకమారు నిర్వహించే మహా కుంబాభిషేకం సోమవారం జరగనుంది. గత నాలుగు రోజులుగా జరుగుతున్న పవిత్రోత్సవ సహిత మహా కుంబాభిషేకము పూజలలో చివరి రోజు జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు అనంత శ్రీవిభూషితులు జగద్గురు అభినవోద్దండ విద్యాశంకరభారతీ మహాస్వామివారల కరకమలములచే మహాకుంబాభిషేకం నిర్వహించనున్నారు. అభినవోద్దండ విద్యాశంకరభారతీ మహాస్వామివారిచే అనుగ్రహభాషణము, సిద్ధిబుద్ధి సమేత గణపతి శాంతి కల్యాణము, అవబృథ స్నానము, మహాదాశీర్వచనము, పండిత సన్మానము, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయి.



ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ సమక్షంలో చెక్కును అందజేస్తున్న మిట్టపల్లి బాబురావు

బంగారు మైసమ్మ ఆలయ అభివృద్ధికి రూ.1.50లక్షల విరాళం

బౌద్ధనగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌కాలనీలో ఉన్న బంగారు మైసమ్మ ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం లష్కరసాధనసమితి ఉపాధ్యక్షుడు మిట్టపల్లి బాబురావు 1లక్ష 50వేల రూపాయల విరాళంను అందజేశారు. త్వరలో జరుగుతున్న ఆలయ ఉత్సవాలు పురస్కరించుకుని ఆలయ సుందరీకరణ పనులు ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ శాసనసభ్యుడు తీగుళ్ల పద్మారావుగౌడ్ సమక్షంలో ఆలయచైర్మన్ గుర్రం పవన్‌కుమార్ గౌడ్‌కు మిట్టపల్లి బాబురావు విరాళాన్ని అందజేశారు.



జూలమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ అతెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్

భక్తిశ్రద్ధలతో శ్రావణ బోనాలు

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని కళాసీగూడ, నల్లగుట్ట, గయేదీన్‌బాగ్, ప్యారడైజ్ సర్కిల్, హైదర్ బస్తీ, కాచీబౌలీ తదితర బస్తీలలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయం, జూలమ్మ దేవాలయం, భ్రమరాంబిక దేవాలయం, సుందరమ్మ దేవాలయం, కనకదుర్గమ్మ దేవాలయాలలో ఆదివారం శ్రావణ బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు విద్యుత్ దీపాలు, రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన దేవాలయాలలో ఉదయం నుంచే సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు. మాజీ కర్పొరేటర్ అతెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్ బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, సతీష్, గణేష్, విజయ్‌చారి, కిషోర్, అరుణ్ భట్, కోటేశ్వర్‌గౌడ్, చందుచారి, టీనాగౌడ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అడ్డగుట్ట కురుమసంఘం ఆధ్వర్యంలో శాస్త్రీనగర్‌లోని బీరప్పస్వామి ఆలయంలో ఆదివారం జరిగిన బోనాల వేడుకల్లో తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇన్‌స్పెక్టర్‌ను ఘనంగా సత్కారించారు. - అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి



పవర్ బోర్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

పవర్ బోరు వేశారు... కనెక్షన్ మరిచారు

● నీటి కోసం అవస్థలు పడుతున్న బల్కంపేటవాసులు

అమీర్‌పేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): బల్కంపేటవాసుల నీటి అవసరాలకు బీజేజేఆర్ నగర్, బల్కంపేట కమ్యూనిటీ హాల్ ఎదుట పవర్ బోర్లు వేయించిన అధికారులు వాటికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో ఏడు నెలలుగా నిరుపయోగంగా ఉంటున్నాయి. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్థానికుల విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేయించి పవర్ బోర్లను వేయించారు. అప్పటి నుంచి నేటి వరకు అవి పనిచేయకపోవడం, ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికార్లకు తెలిపినా పట్టించుకోకపోవడంతో ఆదివారం బల్కంపేటలో వేసిన పవర్ బోర్ ఎదుట నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని కోరుతున్నారు.

వృద్ధుల కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్

● త్వరలో అందుబాటులోకి తేవడానికి.. కసరత్తు చేస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు



రాచకొండ సీపీ సుధీర్‌బాబు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): వృద్ధుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారానికి రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయడానికి సీపీ సుధీర్ బాబు కరసత్తు చేస్తున్నారు. ఈ హెల్ప్‌డెస్క్ అతిత్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది.

● **హెల్ప్ డెస్క్ ఉద్దేశం..**

ఇటీవల ఎంతో మంది వృద్ధులు నేరస్థుల బారిన పడుతున్నారు. గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మి, ఇన్వెస్టిమెంట్, ఇన్సూరెన్స్ కేవైసీ అప్‌డేట్ వంటి తదితర సైబర్ నేరాల బారినపడి రూ.లక్షల్లో పోగొట్టుకుంటున్నారు. అలాంటి సైబర్ నేరాల పట్ల వృద్ధులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్‌లు వస్తే ఎలా అప్రమత్తం కావాలి..? వెంటనే హెల్ప్‌డెస్క్‌ను ఎలా సంప్రదించాలి..? అనే అంశాలపై అవగాహన కల్పిస్తారు. అందుకోసం సీపీ ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే వెళ్లి తమ బాధను చెప్పుకొని పరిష్కరించుకోవడానికి సరైన వేదికలేక అనేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు పోలీసులు అండగా నిలిచి అక్కున చేర్చుకోవాలని సీపీ సంకల్పించారు. నగరంలోని చాలా ఇళ్లల్లో పిల్లలు ఉన్నత ఉద్యోగాలతో విదేశాల్లో స్థిరపడ్డారు.

దీంతో ఇళ్లలో వృద్ధులు మాత్రమే ఒంటరిగా కాలం వెళ్లదీస్తున్నారు. వారిని పలకరించి, మేమున్నామనే భరోసా కల్పించే విధంగా హెల్ప్ డెస్క్‌ను తీర్చిదిద్దనున్నట్లు తెలిసింది. రాచకొండ కమిషనరేట్ పరిధిలో హెల్ప్‌డెస్క్‌లను ఎక్కడెక్కడ అందుబాటులోకి తేవాలి..? వృద్ధులు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఏ నంబర్‌లో? పోలీసులను ఎలా సంప్రదించాలి..? అనే అంశాలపై సీపీ ప్రత్యేక కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది.



బోయినపల్లి జయనగర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో జంపన



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకల్లో జక్కుల మహేశ్వర్‌రెడ్డి, టి.ఎన్.శ్రీనివాస్



పార్శీగుట్ట సంజీవపురంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

సికింద్రాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): బోయినపల్లి జయనగర్‌లో ఆదివారం సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలకమండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, ప్రభుకుమార్‌గౌడ్, టింకుగౌడ్, రాగీరు ఆనంద్‌కుమార్‌గౌడ్, రాజుగౌడ్, వినోద్‌గౌడ్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాపన్నగౌడ్ ధైర్యసాహసాలను మననం చేసుకున్నారు.

పార్శిగుట్ట సంజీవపురంలో..

బౌద్ధనగర్ : పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు ఆదివారం పార్శిగుట్ట సంజీవపురంలో జరిగాయి.

బీజేపీ ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షుడు వనమాల కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకల్లో మహాకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ముఖ్యఅతిథిగా పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు హన్మంత్ ముదిరాజ్, నాయకులు రాజ్‌కుమార్, వెంకటేశ్‌యాదవ్, శ్రీనివాస్, కిరణ్, సోమయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యను పరిష్కరించండి

మారేడుపల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కలుషిత నీటి సరఫరా నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం వెస్ట్ మారేడుపల్లి రోడ్డు నెంబర్ 5, స్ట్రీట్ నెంబర్ 9లో గల ఎస్ఎంఆర్ ఎంపైర్ అపార్ట్‌మెంట్‌వాసులు కలుషిత నీటిని చూపుతూ ఆందోళనకు దిగారు. ఈ సమస్యపై ఎస్ఎంఆర్ ఎంపైర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మారేడుపల్లి జలమండలి అధికారులకు, ఏఈకి గత ఎనిమిది నెలల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కారానికి చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. గత ఎనిమిది నెలలుగా తమ అపార్ట్‌మెంట్‌కు సరఫరా అవుతున్న మంచినీటిలో కలుషిత నీరు కలిసి సరఫరా అవుతున్న విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి తీసుకవచ్చినప్పటికీ ఫలితం చూపడంలేదని వారు విమర్శించారు. గత కొద్ది రోజులుగా సరఫరా అవుతున్న కలుషిత నీటిని తాగడంలేదని బయట నుంచి క్యాన్‌లలో డబ్బులు చెల్లించి మంచినీటి సరఫరా చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ అపార్ట్‌మెంట్‌లో 200మంది జనాభా ఉంటారని తెలిపారు. పలు సందర్భాల్లో కలుషితనీటిని తాగినవారు అనారోగ్యాల బారినపడుతున్నారని, వీరికి బాధ్యత ఎవరు వహిస్తారని వారు ప్రశ్నించారు. అసలే సీజన్ వ్యాధులు ప్రబలుతుండడంతో వీటికి తోడు కలుషిత నీరు సరఫరా కావడంపై అపార్ట్‌మెంట్‌వాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కలుషిత నీటి నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. నిర్లక్ష్యం విడనాడి సమస్య పరిష్కారం చూపాలని అసోసియేషన్ సభ్యులు మొహమ్మద్ ఫైమద్, జోగారావు, శ్రీనివాస్, ప్రసన్న మనోజ్ఞ, డిమాండ్ చేశారు.



క్యాన్‌లో నింపిన కలుషిత నీటిని చూపుతూ నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎంఆర్ ఎంపైర్ అసోసియేషన్ సభ్యులు

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడు

● సుప్రీంకోర్టు న్యాయవాది మోహిత్ కృష్ణ



మోహిత్ కృష్ణ, తదితరులు

తిరుమలగిరి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతదేశంలో కులాలకు, మతాలకు అతీతంగా అందరి క్షేమం, సమానత్వం కోరుకున్న మహావ్యక్తి అని సుప్రీంకోర్టు న్యాయవాది మోహిత్ కృష్ణ అన్నారు. ఆదివారం లోతుకుంటలోని అంబేద్కర్ విగ్రహానికి 76వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా విశ్వరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అంటే జయంతి, వర్ధంతి నిర్వహించడమే కాదని భారతదేశ ప్రజలతోపాటు ప్రపంచంలోనే అణగారిన పేదవర్గాల ప్రజలకు అండగా నిలిచిన మహానుభావుడని, కాని నేటి సమాజంలో కొందరు అంబేద్కర్‌ను ఒక కులానికి చెందిన వాడిగా ప్రచారం చేయడం దురదృష్టకరమని, ఆయన రాసిన రాజ్యాంగం ఇతర అనేక సూచనలు, సలహాలు, హక్కులను భారతదేశ పౌరులందరూ అనుభవిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే అంబేద్కర్ కొందరివాడు కాదు భారతదేశ పౌరులందరివాడని మోహిత్‌కృష్ణ అన్నారు. కార్యక్రమంలో జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యులు మామిడి నారాయణ, ఆస శ్రీరాములు, పురం కన్నయ్య, పి.బి.రాజ్‌కుమార్, ఆసీస్‌రాజ్, ఆస శ్రవణ్‌కుమార్, గొర్రె స్వామి, రాజ్‌కుమార్, బామ్ సేఫ్ నాయకుడు రవీంద్రమాలి, డి.బీ.ఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పులి కల్పన, లక్ష్మణ్‌జీ పాల్గొన్నారు.



సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలకు కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీగణేష్‌ను ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ

నేడు సంతోషిమాత అమ్మవారి జన్మదినం

రెజిమెంటల్‌బజార్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సంతోషిమాత అమ్మవారి జన్మదినం సందర్భంగా రెజిమెంటల్‌బజార్ కాశీ విశ్వనాథస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న సంతోషిమాత ఆలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలతోపాటు సాయంత్రం సంతోషిమాత అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురవీధులలో రథోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు పాల్గొని అమ్మవారి అశీస్సులు అందుకోవాలని ఆలయ ఈఓ, ధర్మకర్తలమండలి తెలిపారు.

ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి

తిరుమలగిరి : పేదవర్గాలకు ఉచిత వైద్య సేవలు అందించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. ఆదివారం బొల్లారం డౌటన్ బజార్‌లోని రీడింగ్ రూమ్‌లో పెనియల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలు అందిస్తున్న పెనియల్ ఫౌండేషన్‌వారికి అభినందనలు తెలియజేశారు. పెనియల్ ఫౌండేషన్ వారు భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిర కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జయప్రకాష్, బోయినపల్లి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడళ్లు

చేనేత సింగారం... నడక వయ్యారం!

● ఆకట్టుకున్న జగదీశ్వర్ హస్తకళా హ్యాండ్లూమ్ ఫ్యాషన్

బేగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అందాల సుందరీమణులు చీరకట్టులో వయ్యారాల నడకలతో ముద్దుగుమ్మలు చేనేత సింగారాలతో సిగ్గులొలికారు. జగదీశ్వర్ హస్తకళా ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి బంజారాహిల్స్‌లోని కళింగ కల్చరల్ హాల్‌లో హ్యాండ్ టూ హ్యాండ్ చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం బేగంపేట కంట్రీక్లబ్‌లో హ్యాండ్లూమ్ కలెక్షన్ థీమ్ ఫ్యాషన్ షోను నిర్వహించారు. కంచి, బెనారస్, సిల్క్, పోచంపల్లి వంటి కలెక్షన్స్‌ను ప్రదర్శించారు. నిర్వాహకులు గుప్తా, మోడళ్లతో కలిసి హ్యాండ్ టూ హ్యాండ్ ప్రదర్శన పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. గుప్తా మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నేటితరం కూడా హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తుందన్నారు.



సుదర్శన హోమం నిర్వహిస్తున్న యాజ్ఞికులు

ఘనంగా శ్రీవారి చక్రస్నానం, సుదర్శన హోమం

మల్కాజిగిరి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం రాత్రి స్వామివారిని ప్రత్యేక రథంపై ఆసీనులను చేసి భక్తుల సందర్శనార్థం ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం స్వామివారికి శ్రీచక్రస్నానం, సుదర్శనహోమం, మహాపూర్ణాహుతి, శిఖర, కుంభ, సంప్రోక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, తులసి రమణాచార్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఏబీ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఆదివారం స్వామివారి కల్యాణానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు.



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీవీఎస్ ప్రభాకర్‌ను కలిసి పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మర్రి శశిధర్‌రెడ్డి - బేగంపేట, ఆంధ్రజ్యోతి

బ్రెయిన్‌డెడ్‌కు గురైన మహిళ

● అవయవాలు సేకరించిన జీవన్‌దాన్ సభ్యులు



సనత్‌నగర్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సభ్యుల అనుమతితో బ్రెయిన్‌డెడ్‌కు గురైన మహిళ అవయవాలను జీవన్‌దాన్ సభ్యులు సేకరించారు. ఎల్‌బీనగర్ చింతలకుంటకు చెందిన కాంతాబెన్ పటేల్ (55) ఈ నెల 16న ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా కళ్లు తిరిగి పడిపోయింది. వెంటనే కుటుంబ సభ్యులు కాంతాబెన్‌ను ఎల్‌బీనగర్ కామినేని ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించినా స్పందించకపోవడంతో బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. కాంతాబెన్ కుటుంబ సభ్యులకు అవయవదానం ఆవశ్యకతను గురించి వివరించిన జీవన్‌దాన్ సభ్యులు కాంతాబెన్ నుంచి రెండు కిడ్నీలు, లివర్ సేకరించారు.

పబ్‌కు వెళ్లిన స్నేహితురాళ్లపై దాడి

రాయదుర్గం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్ఎన్ పబ్‌లో ఇద్దరు అమ్మాయిలతో పాటు ఓ వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు అసభ్యకరంగా మాట్లాడి దాడి చేశారు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. కొండాపూర్‌కు చెందిన ప్రశాంత్‌కుమార్ తివారి శనివారం రాత్రి 11.30 గంటలకు తన ఇద్దరు స్నేహితురాళ్లతో కలిసి కొండాపూర్‌లోని ఎస్ఎల్ఎన్ పబ్‌కు వచ్చాడు. తిరిగి 12.30 గంటలకు ఇంటికి వెళ్లేందుకు కారు వద్దకు వచ్చారు. అదే సమయంలో పక్కన ఉన్న నలుగురు యువకులు అమ్మాయిల పట్ల అసభ్యంగా కామెంట్లు చేశారు. ఎందుకు కామెంట్ చేస్తున్నారని తివారి నలుగురు యువకులను అడుగగా బూతులు తిడుతూ అతడిపై దాడి చేశారు. వారిని అడ్డుకునే ప్రయత్నం చేసిన అమ్మాయిల పైనా దాడి చేసిపరారయ్యారు. దీంతో తివారి గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై భానుప్రసాద్ తెలిపారు.

యువకుడి మెడలోంచి గొలుసు చోరీ

అమీర్‌పేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థి మెడలో ఉన్న బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తులు బైక్ పైవచ్చి లాక్కొని పారిపోయిన సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన చిల్లపల్లి గణేష్(24) సీఎంఏ కోర్సు చదువుతూ ఎస్ఆర్‌నగర్‌లోని అమ్మ హాస్టల్‌లో ఉంటున్నాడు. శనివారం రాత్రి 8 గంటలకు చదువుకునేందుకు ఉడిపి హోటల్ సమీపంలోని స్టడీ రూంకు బయలుదేరాడు. నడుచుకుంటూ వెళ్తుండగా స్కూటీపై వచ్చిన ఇద్దరు అగంతకులు గణేష్ మెడలోని బంగారు గొలుసును తెంచుకునిపోయారు. బాధితుడు కొంతదూరం పరిగెత్తుతూ వెంబడించినప్పటికీ ఆగంతకులు స్కూటీపై వేగంగా పారిపోయారు. అనంతరం బాధితుడు ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదంలో దెబ్బతిన్న కొత్త బీఎండబ్ల్యూ కారు

అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న బీఎండబ్ల్యూ కారు

● బాలుడికి స్వల్ప గాయాలు

ఖైరతాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కొత్త బీఎండబ్ల్యూ కారులో సరదాగా షికారుకు వెళ్లగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో కారు ధ్వంసమైంది. కారులోని బెలూన్లు తెరచుకోవడంతో లోపల ఉన్నవారు క్షేమంగా బయటపడ్డా, ఓ బాలుడికి గాయాలయ్యాయి. ఖైరతాబాద్ ఎస్సై సందీప్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హిమాయత్‌నగర్‌కు చెందిన హితేష్ కుటుంబ సభ్యులు కొత్త బీఎండబ్ల్యూ కారు కొనుగోలు చేశారు. దానికి ఇంకా రిజిస్ట్రేషన్ నెంబరు రాలేదు. కాగా ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో హితేష్ తన స్నేహితురాలు కనిష్కతో పాటు ఆమె సోదరుడు చిరావ్‌శర్మ (14)తో కలసి కారులో హిమాయత్‌నగర్ నుంచి జూబ్లీహిల్స్‌లోని ఓ హోటల్‌కు బయలుదేరారు. తాజ్ బంజారా హోటల్ వద్ద ఉన్న ఫుట్‌ఓవర్ బ్రిడ్జి వద్ద సన్‌రూఫ్‌లో నిలబడి ఎంజాయ్ చేస్తున్న చిరావ్ శర్మ తాను నిలబడ్డ చోట ఉన్న ఒక బటన్‌ను కాలితో తెలియకుండా నొక్కడంతో డ్రైవింగ్ చేస్తున్న హితేష్ సీటు బెల్టు విడిపోయింది. దీంతో సైరన్ మోగుతుండగా సీటు బెల్టును పెట్టుకుంటున్న క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు మధ్యనున్న డివైడర్‌ను ఢీకొంది. దీంతో కారు ముందు భాగం దెబ్బతిన్నది. కారులోని గాలిబుడగలు తెరుచుకోవడంతో తీవ్ర గాయాలనుంచి తప్పించుకున్నా సన్‌రూఫ్ పైన నిలబడ్డ చిరావ్‌కు గాయాలయ్యాయి. డివైడర్ మధ్యనున్న తృటిలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొనేదని ఎస్ఐ తెలిపారు. కారును అదుపులోకి తీసుకొని డ్రైవింగ్‌పై ఆరా తీస్తున్నామని పోలీసులు తెలిపారు.

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మల్కాజిగిరి కన్వీనర్‌గా రుత్విక్



రుత్విక్‌కు సన్మానం

మల్కాజిగిరి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి మల్కాజిగిరి కన్వీనర్‌గా పండ్రంగి రుత్విక్ నియమితులయ్యారు. ఆదివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో హన్మంతరావు, దాసన్‌జీ, ఉడుత నవీన్, ప్రియతం రామకృష్ణ, డీఎస్ వెంకటేష్, డాక్టర్ నర్సింహగౌడ్, మాజీ కౌన్సిలర్ ఆనంద్ గోలీకార్ తదితరులు పాల్గొన్నారు.